# అపరాజిత

శ్రీమతి డి. వర్ధని

"ముహూర్తం సమీపిస్తూంది. పెళ్లికూతుర్ని తీసుకురండి." అన్న పురోహితుడి మాటలు బిగ్గరగా వినిపించేయి. నన్ను పెళ్లి పందిరిలోకి తీసుకొచ్చి కూర్చోబెట్టేరు. పురోహితుడు మంత్రాలు చదూతున్నాడు. మంగళ వాద్యాలు మ్రోగుతున్నాయి. ఒకరి శిరస్సు మీద ఇంకొకరం జీలకర్ర బెల్లం ఉంచి, ప్రమాణాలు చేసుకున్నాం. మా మధ్య పట్టిన తెర తొలగించేరు. నేను తలఎత్తి చూసేను. నా ప్రాణస్నేహితురాలు రాధ పెళ్లికొడుకు పక్కనే కూర్చుని నవ్వు ముఖంతో నావైపే చూస్తూంది. రాధని చూడగానే నా మనస్సు ఎనలేని ఆత్మీయతతో నిండిపోయింది నా నేత్రాలు ఆనందంతో చమర్చేయి. తలవంచుకున్నాను. మల్లెల పరిమళంతో అగరువత్తుల పొగ వలయాలుగా నా ముఖం వైపు రా సాగింది...

ఎన్ని జన్మలెత్తినా రాధ ఋణం తీర్చుకోలేను. రాధకి నా కృతజ్ఞతలు ఎలా చెప్పాలో తెలీదు. మా ఇద్దరిదీ ఎంత విచిత్రమైన అనుబంధం! ఈ వివాహంతో, మా ఇద్దరి మధ్య ఉన్న స్నేహంతోపాటు బాంధవ్యం కూడా ఏర్పడింది.

మా స్నేహం తలుచుకుంటే నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. స్నేహానికి సమ వయస్కులై ఉండాలంటారు. కాని రాధ వయస్సులో నాకన్న పెద్దదయినప్పటికీ, మేం రాజమండ్రిలో వాళ్లప్రక్క ఇంట్లో ఉండడంవల్ల, ఒకే స్కూల్లో చదూకోడం వల్ల, రాధకి నాకు స్నేహం కలిసింది. కాలంతోపాటు మా స్నేహం పెనవేసుకుని రాధామాధవంలా పరిమళం విరజిమ్మింది. నాన్నగారికి పి. డబ్ల్యు. డి. లో ఉద్యోగం కావడంవల్ల, పెద్దాపురం బదిలీ అయింది. మేం వెళ్లిపోవలసి వచ్చింది. రాధని విడిచి వెళ్లాలంటే నాకు చాలా బాధ కలిగింది. కాని మా స్నేహం విడిపోకుండా మా మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే ఉండేవి. ఆ సంఘటన జరిగి కొన్ని సంవత్సరాలు గతించినా గతస్మృతులు ఇంకా నన్ను వెంటాడుతూనే ఉన్నాయి...

అమ్మ నా పూలజడ సవరించింది. నా ఆలోచనలు అమ్మవేపు మళ్లేయి...

అమ్మ పూర్వాచార పరాయణత్వం జీర్ణించుకున్న కుటుంబంలో పుట్టింది. నా చదువు మాన్పించి గృహకృత్యాలు నేర్పింది. చిన్న వయసులోనే వివాహం చెయ్యాలని పట్టు పట్టింది. నాన్నగారు సంబంధాలు వెతుకసాగేరు. బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న ఓ పెళ్లికొడుకు నన్నుచూసి మెచ్చుకున్నాడు. కట్న కానుకలు మాట్లాడుకుని ముహూర్తం నిర్ణయించేరు. ఈ విషయం రాధకి ఉత్తరం వ్రాస్తూ, పదిరోజులు ముందుగా రమ్మని కోరేను. ఇంటరు పరీక్షలు వ్రాసి విశ్రాంతిగా ఉండడంవల్ల రాధ నేను కోరినట్లు ముందుగానే వచ్చింది. అమ్మకి నాన్నగారికి ప్రతి పనిలోనూ సాయపడుతూ చేదోడు వాదోడుగా మసలింది. మేం ఉన్నది చిన్న ఊరు కావడం వల్ల, అమ్మతో నాన్నగారితో కలిసి కాకినాడ వెళ్లి, నాకు ఎటువంటి చీరలూ నగలూ బాగుంటాయో, ఎంచి కొనిపించింది. మట్టెలు మంగళసూత్రాలు మొదలైన వాటికి ఆర్డరిచ్చి వచ్చేరు.

మా ఇంట్లో నా వివాహం మొదటి శుభకార్యం కావడంతో, నాన్నగారు చాలా అట్టహాసంగా తలపెట్టేరు. బంధువులు స్నేహితులు సహోద్యోగులు అందరూ పెళ్ళికి వచ్చేరు. ఆ రోజు నన్ను పెళ్లికూతుర్ని చేసేరు. అమ్మ రాధని తోడిపెళ్లికూతురుగా ఉంచింది మా ఇద్దరికీ ఒక్కలాంటి చీరలే తెచ్చింది. రాత్రి అందరితో కలిసి, నేను రాధ భోజనాలు చేస్తున్నాం. "నువ్వేనా పెళ్లికూతురివి ?" అంటూ మొగపెళ్లివారితో వచ్చిన ఓ బామ్మగారు రాధ ముందు కూర్చుని ప్రశ్నించింది.

"నేనుకాదు ఈ ప్రక్క కూర్చున్న అమ్మాయి" అని రాధ నన్ను చూపించింది. నా ముఖం రాధ ముఖం మార్చి మార్చి పరీక్షగా చూసింది బామ్మగారు.

"నీ నుదుట కల్యాణ తిలకం, చెక్కిట చాదు చుక్క చూసి నువ్వే పెళ్లికూతురిని కాబోలు! అనుకున్నాను. ఎవరింట్లో పడతావో! చిదిపి దీపం పెట్టుకోవచ్చు." అని రాధని పదే పదే మెచ్చుకుని వెళ్లిపోయింది.

బామ్మగారు మండువేసంగిలో కూడా వేడినీళ్ల స్నానం చేసి, పలహారం ముగించింది; మగపెళ్లివారంతా భోజనాలు చేసి, విడిదింటికి వెళ్లేసరికి అర్ధరాత్రి దాటింది; మర్నాడు రాత్రి పదిగంటలకి ముహూర్తం కావడంవల్ల మా ఇంట్లో అందరూ విశ్రాంతిగా నిద్రపోయేరు; నేను రాధ డాబామీద చల్లని వెన్నెల్లో మాట్లాడుకుంటూ పడుకున్నాం; అయినా నా మనస్సు బామ్మగార్ని గురించే ఆలోచిస్తూంది; అంతలోకే నిర్మలాకాశంలో పున్నమి చంద్రుణ్ణి ఓ రాక్షసుడి ఆకారంలో ఉన్న నల్లటి మబ్బు కప్పేసింది.

తెల్లవారు ఝామున మంగళకరంగా సన్నాయి వాయిద్యం వినిపించడంతో నాకు మెలుకువ వచ్చింది. రాధని తట్టిలేపి క్రిందికి దిగివచ్చేను. రాధ నన్ను అనుసరించింది. "విడిదింటి దగ్గర మ్రోయించండి" అని చెప్పి అమ్మ సన్నాయిమేళం వాళ్లని విడిదింటికి పంపింది. తర్వాత అమ్మ నాన్నగారు కాఫీ ఫలహారం వంట బ్రాహ్మడి చేత పట్టించుకుని వెళ్లేరు. అరగంటలో దిగులు ముఖాలతో తిరిగి వచ్చేరు. విడిదింట్లో జరిగన విశేషాలు వివరించేరు.

"మేం వెళ్లగానే ఓ బామ్మగారు పందిరిలోకి వచ్చింది. ఇక్కడ మ్రోయించ నక్కరలేదు. మేం వెళ్లిపోతున్నాం" అంటూ తరిమేసిందని, దార్లోనే మేళంవాళ్లు ఎదురై చెప్పేరుట. అమ్మ నాన్నగారు ఆతృతగా విడిదింటికి వెళ్లేరుట. అప్పటికే పెళ్లివారు సామాన్లన్నీ సర్దేసుకున్నారుట. "ఏమిటి ఇదంతా ?" అని ప్రశ్నించేరుట.

"పెళ్లికొడుకు అన్నభార్య ప్రసవించినట్లు కబురు వచ్చింది. పెళ్లి పనికిరాదు. పదిరోజుల్లో ఇంకో ముహూ

SP
Santhosh
Printers
Mayfair Junction, :: DABA GARDENS :: Visakhapatnam-530 020

# మళ్ళీ కలాలకి పదును పెట్టండి !

——భైరవయ్య

మళ్ళీ కలాలకి పదును పెట్టండి
కల్లలైన కలలన్నీ చెదరగొట్టి
బీడుపడ్డ హృదయాల్లో ఉద్రేకం పండించండి
చల్లారిన యువతరం రక్తంలో ఆవేశం ఒంపండి
రైటర్స్ ఆఫ్ ది ఫ్యూచర్
ఉప్పొంగిన నాతరం శక్తిని నిర్వీర్యం చెయ్యకండి

మళ్ళీ పొలాలని చదును చెయ్యండి
అడ్డుపడ్డ హద్దులన్నీ పగులగొట్టి
బంజర్లకి ఈఖటాచోర్ల నెత్తుర్ని మళ్ళించండి
దిక్కు తెలియని యువతరం గుండెల్లో కర్తవ్యాన్ని దున్నండి
ఫార్మర్స్ ఆఫ్ ది ఫ్యూచర్
ఎరుపెక్కిన నాతరం ఉత్తేజాన్ని పందికొక్కుల పాలు చెయ్యకండి

మళ్ళీ కొలిమిలన్నీ రాజెయ్యండి
తుప్పెక్కిన కత్తులన్నీ సానబెట్టి
కలుపు మొక్కల్ని ఊచకోత కొయ్యండి
నీళ్లు నిండిన యువతరం కళ్ళల్లో మంటల్ని మండించండి
వర్కర్స్ ఆఫ్ ది ఫ్యూచర్
చెలరేగిన నాతరం తిరుగు మంటల్ని చల్లార్చకండి

మళ్ళీ కలాలకి పదును పెట్టండి
మళ్ళీ పొలాలని చదును చెయ్యండి
మళ్ళీ కొలిమిలన్నీ రాజెయ్యండి
కల్లలైన కలలన్నీ చెదరగొట్టి
అడ్డుపడ్డ హద్దులన్ని పగలగొట్టి
తుప్పెక్కిన కత్తులన్ని సానబెట్టి
సిటిజన్స్ ఆఫ్ ది ఫ్యూచర్
ఈ వర్తమానాన్ని, భవిష్యత్తునీ శాసించండి !

ర్తం నిర్ణయించి ఉత్తరం వ్రాస్తాం" అన్నారుట.

"అయ్యో ! ఆ విషయం ముందే తెలియజెయ్య లేకపోయేరా ?"

"ఇలా జరుగుతుందని మాకు మాత్రం తెలుసా ? మాకూ ఉన్నారు ఆడ పిల్లలు." అని పైగా నిష్ఠూరంగా మాట్లాడిందిట బామ్మగారు.

బంధువులతో నిండి ఉన్న మా ఇల్లంతా గందరగోళం అయిపోయింది మంగళసూత్రాలు తెచ్చిన కంసాలి, బట్టలషావుకారు, మేళంవాళ్లు, వంటవాళ్లు, గుమికూడి, పెళ్లివారిని అడ్డుకుని అమ్మాయి మెళ్లో మంగళసూత్రం కట్టిస్తామంటూ, బయల్దేరబోయేరు.

పెళ్లి ఒక సుందర స్వప్నంగా ఊహించుకున్న నేను, "వాళ్లదారికి అడ్డు వెళ్లకండి. నా పెళ్లి ఘర్షణతో జరగడం నేను సహించలేను. ఆ మోసగాణ్ణి నేను వివాహం చేసుకోను." అని రెండు చేతుల్తోనూ ముఖం కప్పుకుని ఘోరుస దుఃఖించేను

విడిదింట్లో జరిగిన అన్ని విషయాలూ తర్వాత పనిమనిషి ద్వారా తెలిసేయి. పెళ్లికొడుకు అమ్మమ్మ అంటే బామ్మగారు పెళ్లికూతురు ఎవరో వివరంగా తెలుసుకుని విడిదింటికి వెళ్లేక, "ఆ అమ్మాయి ఏం బాగుందని ? మీ తండ్రి కొడుకులు చూసి బాగుందంటే నిజమే అనుకున్నాను. మీరు పట్టుబట్టి ఆ పిల్లనే చేసుకున్నారంటే నా ఆస్తిలో చిల్లిగవ్వ కూడా మీకు దక్కనివ్వను," అని బెదిరించిందిట. ఆవిడకి మొగపిల్లలు లేని కారణం వల్ల పెద్దకూతురు కొడుకు మనుమణ్ణి దగ్గర ఉంచుకుని పెంచిందిట. డబ్బే ప్రధానంగా భావించిన ఆ తండ్రి కొడుకులు మూటా ముల్లా కట్టేసి, ఒక ఆడపిల్ల జీవితం ఏమవుతుందో అన్న ఆలోచనే లేకుండా వెళ్లిపోయేరు.

పెళ్లి ఆ విధంగా గందరగోళం అయిపోయింది. రాధ ఎంత ఉత్సా

హంగా వచ్చిందో అంత నిరుత్సాహంగా వెళ్ళిపోయింది. పదిరోజుల తర్వాత రాధ ఉత్తరం వ్రాసింది. " మీ అమ్మాయిని ఇస్తే చేసుకుంటాం," అని బామ్మాగారు వాళ్లనాన్నగారికి ఉత్తరం వ్రాయించిందని, తన వల్లనే నాకు అన్యాయం జరిగిందని... చాలా బాధపడుతూ వ్రాసింది. పిచ్చిది కాకపోతే తనేం చేసిందని బాధపడ్డానికి.

నేను చదువుకుని బి. ఎ. పాసయ్యేను మా పెద్దన్నయ్య ఎమ్. ఎ. పూర్తి చేసేడు. వెంటనే రాజమండ్రిలో ఉద్యోగం వచ్చింది తర్వాత నాన్నగారు రిటైరు అయ్యేరు. అందరం అన్నయ్య దగ్గరే ఉండడం జరిగింది. తిరిగి రాధ నేను చేరువయ్యాం. నేను ఉద్యోగ ప్రయత్నం చెయ్యసాగేను. కాని అమ్మ సంబంధం చూసి పెళ్ళి చెయ్యమని ఈసారి అన్నయ్యని ఒత్తిడి చెయ్యసాగింది. నేను ఎంత వద్దని చెప్పినా నామాట లెక్కచెయ్యలేదు. అన్నయ్య సంబంధాలు చూడడం మొదలు పెట్టేడు. ఒకటి కుదిరినట్టే కుదిరి తప్పిపోయింది; మరొకటి ముహూర్తం నిర్ణయించేక చేసుకోమంటూ ఉత్తరం వ్రాసేసేరు. నాకు వివాహయోగం లేదని నష్టజాతకురాలినని, ఇంకా లేనిపోని అపవాదులకు గురయ్యేను. దాంతో అమ్మ నాన్నగారు శారీరకంగానూ, మానసికంగానూ చాలా కృంగిపోయేరు. వాళ్లని చూస్తూంటే నాకు ఎక్కడలేని బాధ



## పరిభ్రమించే దూరదర్శిని

—శ్రీ వసంతరావు వెంకటరావు

నక్షత్రాలను గ్రహాలను సూర్యచంద్రులను స్పష్టంగా చూపేది దూరదర్శిని. 1610వ సంవత్సరంలో గెలిలీయో మొదటి దూరదర్శిని నిర్మించి ఖగోళాలను పరిశీలించినప్పుడు ఎంతో ఆశ్చర్యం కలిగింది. చంద్రునిలో బిలాలను, శనిగ్రహం చుట్టూ వలయాలను, గురుగ్రహానికి నాలుగు చంద్రులను, సూర్యునిలో నల్లటి మచ్చలను చూపిన దూరదర్శిని నూతన జ్ఞానార్జనకు అద్భుతమైన ద్వారం తెరిచింది.

అప్పటినుండి పెద్దపెద్ద దూరదర్శినులను నిర్మించడానికి ప్రయత్నాలు జరిగేయి. వీటిలో కాంతిని పరావర్తించే పుటాకార దర్పణం ముఖ్యభాగం, దాని నిడివి పెద్దది అయినకొద్దీ చూడగల వివరాలు ఎక్కువఅవుతాయి; ఆకాశంలో ఎక్కువ దూరం చూడగల అవకాశం కలుగుతుంది. ఇప్పుడున్న దూరదర్శినులలో పెద్దదాని దర్పణం నిడివి 200 అంగుళాలు అది మౌంట్ పలోమార్‌లో ఉంది. దాని మూలంగా ఖగోళశాస్త్రం ఎంతగానో పెరిగింది. నక్షత్రాల గురించి, గేలక్సీల గురించి విచిత్రమైన విషయాలు వెలుగులోకి వచ్చేయి. రకరకాల క్రొత్త నక్షత్రాల ఉనికిని తెలుసుకొన్నారు.

దూరదర్శినులను మెరుగుపరచడానికి, వాటి దృష్టిని నిశితం చేయడానికి కృషిజరుగుతునే ఉంది. అమెరికాలో అంతరిక్ష దూరదర్శిని నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికయే ఖర్చులో అమెరికా 85 శాతమూ, యూరోపియన్ స్పేస్ ఏజన్సీ 15 శాతమూ భరించడానికి ఒప్పందం కుదిరింది. ఆదూరదర్శిని కాంతిని సంగ్రహించే వస్తుదర్పణం వ్యాసం 2.4 మీటర్లు అంటే 96 అంగుళాలు. అంతకన్న పెద్దవి ప్రస్తుతం లేకపోలేదు. అయితే, ఈదూరదర్శినికి ఒక అంతరిక్ష నౌక 600 కిలోమీటర్ల ఎత్తునఉంచి భూమిచుట్టూ తిరుగుతూఉంటుంది. ఈపథకం 1984 తుదిలో కాని 1985 మొదటిలోకాని అమలుజరుగుతుంది.


కలిగేది. ఒడ్డున పడ్డ చేపలా నా మనస్సు గిలగిలా కొట్టుకునేది.

"రాధా !" ఎవరో పిల్చేరు. నా ఆలోచనలు రాధవేపు మళ్ళేయి...

ఒకరోజు రాధ నాతోఅంది. "పెళ్ళి కుదరలేదని ఎందుకే అలా బాధ పడతావు ? ఆవగింజ పరిమాణం కలిగిన ముత్యానికైనా విలువ ఉన్నట్లు. జీవితంలో ప్రతి క్షణానికి విలువవుంది. మనకి వచ్చే కష్టాలుకూడా ఒకప్పుడు మంచికే వస్తాయి. అప్పుడు ఆ వివాహం అలా తప్పిపోబట్టే చదువుకొని బి. ఎ. పాసయ్యేవు ఇప్పుడు ఇంకేం మంచి జరుగుతుందో? మంచి ఆదర్శ భావాలు కలవాడు నీకు భర్తగా లభిస్తాడేమో ?" అంది.

"నాగురించికాదే నేను బాధపడేది. అమ్మ నాన్నగారు ఉన్న ఒక్క ఆడపిల్లకి వివాహం చెయ్యలేకపోయేం, అని ఎంత బాధ పడుతున్నారో నీకు తెలీదు. రాత్రీపగలూ వాళ్ళని కంటికి రెప్పలా కాపాడుకొస్తున్నాం. నా కారణంగా వాళ్ళకి మనశ్శాంతి కరువయింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్లనీళ్లు తుడిచే అదృష్టానికి నేను నోచుకోలేదు. నాలాంటి దౌర్భాగ్యులు పుట్టకపోయినా బాగుండేది !" అని నామనస్సులో వ్యధంతా వెళ్ళబోసుకున్నాను.

పది నిముషాలు మా మధ్య నిశ్శబ్దంగా గడిచేయి......




"నీమనస్సు ఎంత క్షోభిస్తూందో తెలిసింది. నామూలంగా నీపెళ్ళి తప్పిపోయింది. పాపిష్టిదాన్ని, అప్పుడు రాకపోయినా బాగుండేది !" అని రాధ ఒక్క నిట్టూర్పు విడిచింది.

"నువ్వేం చేసేవు ? నా నుదిటివ్రాత ఎలావుందో అలాగే జరిగింది. అన్నాను నిస్పృహతో !

"మనం బాధ పడి ఏం లాభం చెప్పు ? మన చేతిలో ఏముంది? విధి నడిపించినట్లు నడవడమే మన కర్తవ్యం. కష్టమైనా సుఖమైనా ధైర్యంగా ఎదుర్కోవాలి" అని ధైర్యం చెప్పింది.

రోజులు గడిచేయి....

అంధకారంలో నేను ఎటో వెళుతున్నట్లు, ఒక అభయ హస్తం నా చెయ్యి పట్టుకుని వెలుగువైపు నడిపిస్తున్నట్లు కలవచ్చింది... నాకు మెలుకువ వచ్చి ఎంతో ఆశ్చర్యం కలిగింది. కిటికీలో నుంచి బైటకి చూసేను. ఆకాశంలో చందమామ మబ్బుల్లోంచి తొంగి చూస్తున్నాడు.

తెల్లవారింది హాల్లో కూర్చుని రాత్రి వచ్చిన స్వప్నం గురించే ఆలోచిస్తున్నాను. ఇంతలో రాధ ఉత్సాహంగా ఒక యువకుణ్ణి వెంట తీసుకువచ్చింది. తన బంధువుగా మా కుటుంబ సభ్యులకు పరిచయంచేసింది. పేరు విశ్వం అని, ఉద్యోగం చేస్తున్నాడని, ఆదర్శ భావాలు కలవాడని, పైగా కవి అని, గేయాలు రాసి పాడతాడని, అతని గురించి వివరాలు చెప్పింది...

మర్నాడు ఉదయం రాధ మళ్ళీ వచ్చింది. నాస్వప్నం గురించి వివరించేను రాధ చిన్న చిరునవ్వు నవ్వింది దాని ఆంతర్యం నాకు అవగాహన కాలేదు రాధ వెళ్ళిపోతూ, సాయంత్రం శివాలయానికి రావే ! దైవ దర్శనం చేసుకుని కాస్సేపు సరదాగా కూర్చుందాం!" అంది "అలాగే" అంటూ తల ఊపేను. "తప్పకుండా రావాలి", అని నాచేత ఒప్పించి మరీ వెళ్ళింది.

ఎప్పుడూలేంది ప్రత్యేకంగా అలంకరించుకోవాలనిపించింది, తెల్లటి

వెంకటగిరి చీర, మేచింగు జాకెట్టు వేసుకున్నాను. జడలో మల్లెలు, మెళ్లో ముప్పేట ముత్యాల దండ, చేతులకు ముత్యాల గాజులు పెట్టుకుని, దేవాలయానికి బయల్దేరేను. ప్రాంగణంలో అడుగుపెట్టగానే, సాయంకాల ఘంటా రావం మోగింది. పుజారి సంధ్యా హారతి సమర్పిస్తున్నాడు. హారతి కళ్లకద్దుకుని భక్తిగా నమస్కరించేను, కళ్ళు తెరిచేసరికి, తన బంధువు అని పరిచయం చేసిన విశ్వం ఎదురుగా కనిపించేడు. ఎంతో మొహమాట పడుతూ, "రాధ రాలేదా" అని ప్రశ్నించేరు.

"వస్తుంది రండి", అంటూ మండపం వేపు నడిచేరాయన.

నేను రాధ కోసం ఎదురు చూడ సాగేను. కాని ఆయన తనకుటుంబ విషయాలు చెప్తూ, మధ్యమధ్య నాకు మౌనభంగం కలిగిస్తూ, మా కుటుంబ విషయాలు ఒక్కొక్కటీ అడిగి తెలుసుకున్నారు. తర్వాత జేబులోంచి ఒక కాగితం తీసి చదవమంటూ అందించేరు. అది రాధ ఆయనకి వ్రాసిన ఉత్తరం.

అన్నయ్యకి :

వా స్నేహితురాలు మాధవి బి.ఎ. పాసయ్యింది. నాకళ్ళకి అందంగానే కనిపిస్తుంది. ఇదివరకు నామూలంగా దానికి పీటలమీద పెళ్ళి తప్పిపోయింది, ఒకమారు పెళ్ళి తప్పిపోయిన అమ్మాయిని తిరిగి పెళ్ళిచేసుకుందికి ఎవరూ ముందడుగు వెయ్యలేదు. లేనిపోని అపవాదులకు గురయ్యింది. ఆవివాహం ఎలా తప్పిపోయిందో నాకు తెలుసు. నామీద పూర్తి నమ్మకం ఉంటే నా స్నేహితురాల్ని నువ్వు వివాహం చేసుకుని ఆమెకి, ఆమె తల్లి దండ్రులకి, మనశ్శాంతి కలిగించు, మానవత్వం గల మనిషిగా ఆలోచించు. నువ్వు ఆదర్శభావాలు కలవాడివి. వజ్రాన్ని బంగారంలో పొదిగినప్పుడే రాణిస్తుంది. ఏమంటావు ?

రాధ

ఉత్తరం చదివి నేనుమౌనంగా ఉండిపోయేను

"రాధా మాధవంలా పెనవేసుకుని పరిమళాలు వెదజల్లే మీఇద్దరి స్నేహం గురించి, మీమధ్య జరిగిన మరెన్నో సంఘటనల గురించి, రాధ నాకు వివరంగా చెప్పింది. మీ మనస్సు ఎంత స్వచ్ఛమైందో మొదట మిమ్మల్ని చూసినప్పుడే గ్రహించ గలిగేను. మీకు అంగీకారమే అనుకుంటాను ?" అన్నారు.

నేను మాట్లాడలేకపోయేను.

రాధ రూపం నాకళ్ళముందు మెదిలింది. తర్వాత ఆరూపం దేవతగా రూపు దిద్దుకుంది. నాకళ్లు చెమర్చేయి.

ఇంతలో, ఆలస్యం "అయింది కదూ ?" అంటూ రాధ వచ్చింది. నా దగ్గరకూర్చుని, "ఛా! ఏడుస్తున్నావా ?" అని నాకళ్ళు తుడిచింది.

"నీ పెళ్లి సమస్య నేనే పరిష్కరించాలనుకున్నాను. కాని ముందుగా విశ్వం అంతర్యం తెలుసుకోకుండా, అతని గురించి నీకు తెలియర్చడం ఇష్టం లేకపోయింది. విశ్వం వ్రాసిన జవాబు నువ్వే చదువు," అని ఆవుత్తరం నా చేతిలో ఉంచింది.

చిరంజీవి రాధకి :

నీకు నచ్చిన అమ్మాయి నాకు తప్పకుండా నచ్చితీరుతుంది. మాధవిని నేను తప్పకుండా వివాహం చేసుకుంటాను. నువ్వు నిశ్చింతగా వుండు. త్వరలో వస్తాను.

విశ్వం

నా పెళ్లి బాధ్యత తనమీద వేసుకుంది. నా వేదనా భరితమైన హృదయానికి అమృతం లభించింది. నా తల్లిదండ్రులకు మనశ్శాంతి కలిగింది. కారు చీకట్లోకి కాంతికిరణంలా నాజీవితంలోకి విశ్వం ప్రవేశించబోతున్నారు. మనస్సులోనే రాధకి కోటి కృతజ్ఞతాంజలులు సమర్పించేను...

పురోహితుడు నన్ను పెళ్ళికొడుకు ప్రక్కన కూర్చోమన్నాడు. విశ్వం ముందుకి జరిగి నాకు చోటు ఇచ్చేరు. అప్రయత్నంగా మాఇద్దరికళ్లూ కలుసుకున్నాయి.

విశ్వం అన్న పేరుకి తగ్గట్టుగా ఎంత విశాల హృదయం ఆయనది ! ఒకమారు వివాహం తప్పిపోయిన

(తరువాయి 17వ పేజిలో)

ఉన్నాయేమో అనే భ్రమకలిగించేలా కొంత సేపు ప్రవర్తిస్తుంది. ఇంకోసారి తనకీ ప్రపంచంతో సంబంధం లేనట్లు ప్రవర్తిస్తుంది, విచిత్రమైన పరిస్థితుల్లోనే సరసిజ నాజీవితంలో ప్రవేశించింది. అప్పుడు నాకు కొత్తగా ఉద్యోగం వచ్చినరోజులవి. జీవితంలో స్థిరపడడానికి ప్రథమ సోపానం ఏర్పడింది. హైస్కూల్లో B Ed. లెక్కలు టీచరుగా వేశారు. నాన్నగారు ఉద్యోగ రీత్యా ఎన్నో ఊళ్ళు తిరగడం వల్ల ఆయన ఆరోగ్యం చెప్పుకోదగ్గది కాకపోవడం వల్ల అమ్మ ఆయనతో ప్రతి ఊరు వెళ్ళేది. అప్పటికి మా చెల్లి 16 సంవత్సరాల కన్నెపిల్ల చదువప్పటికే ఆలస్యమైంది మంజులకి క్లాసు పుస్తకాలకంటే నవల్సు అంటే మక్కువ ఆవిషయం సమయం చూసి ఒక్కోసారి మందలించేవాడిని ఒక్కోసారి గమనించినా గమనించనట్లు ఊరుకునేవాడిని.

ఆరోజు నాకు బాగా జ్ఞాపకం నేను వరండాలో కూర్చుని రాసుకుంటున్నాను అంతలో

"మంజులుందాండీ" అంటూ ఎవరిదో తియ్యని కంఠం వినిపించింది.

"ఉంది ఉండండి పిలుస్తాను" అంటూ లోపలికి వెళ్ళి మంజుతో చెప్పి నాగదిలోకి వెళ్ళి కూర్చున్నాను. ఆ అమ్మాయి వెళిపోయిందని చెప్పిన తరువాత గాని నేను బయటకురాలేదు. చిన్నప్పటినుండి నాకు అమ్మాయిలతో

(13వ పేజి తరువాయి)

అమ్మాయి తిరిగి వివాహానికి అనర్హురాలని అంటుంది సమాజం. అయినా సహృదయంతో నన్ను వివాహం చేసుకుందుకి ముందడుగు వేశారాయన. కాలేజీల్లో పోటీల్లో బల్ల చరిచి వివాహాల మీద ఉపన్యాసాలు ఇవ్వడంలేదు ఆదర్శానికి ప్రతీకలా విశ్వంలాంటి వాళ్ళు నూటికి ఒకరు ఉంటే చాలు, నరనరాల్లో జీర్ణించి పోయిన మూఢాచారాలు మారడానికి; పురుషులంతా విశ్వంలాంటి వాళ్ళే అయితే ఎంత బాగుంటుంది? జన్మ జన్మలకీ విశ్వం నాకు భర్త కావాలి. రాధ నాకు స్నేహితురాలు కావాలి, అని దైవాన్ని మనఃపూర్వకంగా ప్రార్థించేను.

మంగళ వాద్యాలు మారుమ్రోగేయి. నేను తేరుకుని కళ్ళు ఒత్తుకున్నాను.

"మాంగళ్యం తంతునా నేన మమ
జీవన హేతూనాం...
కంఠె బధ్నామి శుభగే త్వంజీవ
శరదాం శతం..."

పురోహితుడు మంత్రాలు చదువుతూండగా విశ్వం నా మెళ్ళో మెరుస్తున్న మంగళ సూత్రం ముడి వేసేరు. అంతా మా వధూవరులపై శుభాక్షతలు జల్లేరు. పురోహితుడు పెద్దలందరకీ నమస్కరించి, ఆశీస్సులు అందుకోమన్నాడు నేను ముందుగా నా హితైషి స్నేహితురాలు, ఆత్మబంధువు అయిన రాధ వేపు సాగిపోయేను. అంతా ఆశ్చర్యంగా చూసేరు. రాధ వదనంలో సహస్రకమలాలు ఒక్కసారి వికసించినంత సంతోషాన్ని గుర్తించేను. రాధ పదకమలాలకి నమస్కరిస్తూంటే, విశాలమైన రాధ కనుదోయిలో ఉబికిన ఆనంద బాష్పాలు నా హస్తాలమీద పడ్డాయి. వాత్సల్యపూరితంగా దీవించి, మనసారా నన్ను మరొక్క మారు కౌగలించుకుంది. విశ్వం వెలుగుతో నా హృదయం నిండిపోయింది. ●

## పరిభ్రమించే దూరదర్శిని
**2**

అంతరిక్ష దూరదర్శిని జీవితకాలం 15 సంవత్సరాలు అని అంచనా. అయితే 20 ఏళ్ల వరకూ పనిచేసే అవకాశం లేకపోలేదని నిర్మాతల అభిప్రాయం. దీనిలో వ్యోమగాములుండరు. పనులన్నీ తనకు తానే చేసుకొంటుంది. కాని $2\frac{1}{2}$ సంవత్సరాల కొకసారి వ్యోమగాములు ఆ నౌకలో ప్రవేశించి దూరదర్శినికి అవసరమైన మరమ్మత్తులు చేస్తారు, కొత్త భాగాలు చేరుస్తారు. దీని పూర్తి నిర్వహణకు బాధ్యత వహించినది గొడార్డ స్పేస్ ఫ్లైట్ సెంటర్.

అంతరిక్ష దూరదర్శిని ప్రయోగించడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అంత ధనవ్యయం నిష్ప్రయోజనంగా కొందరికి కనిపించవచ్చు. అయితే విజ్ఞానం యొక్క లక్ష్యాలలో విశ్వంయొక్క సృష్టి స్థితి లయాలు తెలుసుకోవడం ఒకటి. ఖగోళాల జ్ఞానం సంపాదించడంలో దూరదర్శిని ప్రధాన పాత్ర వహిస్తుంది. అయితే, భూకేంద్రాలలోనున్న దూరదర్శినులకు ప్రకృతి సిద్ధంగా ఒక అవరోధముంది. నక్షత్రాల కాంతి భూతలాన్ని చేరేలోపుగా కొన్నివందల మైళ్ల దళసరిగల గాలిలోంచి ప్రయాణం చేయాలి. ఆ ప్రయాణంలో కాంతిలోకొన్ని భాగాలను గాలి, ఇతర వాయువులు హరిస్తాయి. కాగా, వాటినుండి లభ్యం కావలసిన వివరాలు లభించవు.